జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 22 | నవంబర్ | 2025 ♦ పేజీలు : 4



## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నవంబర్ 25 లోగా దరఖాస్తులు సమర్పించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి 5 నుండి 9 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25 సాయంత్రం 5.00 గంటల లోగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాల, ఖమ్మం

మిగతా 2 లో...



## వివి పాలెం లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..
- ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయాలి

**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి వర్యులు, శుక్రవారం రఘునాధ పాలెం మండల వి. వెంకటాయ పాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చే లోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు.



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం

మిగతా 2 లో...



## ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫుట్ పాత్ పై ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి
- రాంగ్ రూట్ డ్రైవింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు
- నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు

మిగతా 2 లో...

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర పిఎసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్,తసిల్దార్ ఆర్ రాంబాబు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ధాన్యం దిగుబడి ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బండారు నరసింహారావు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని, దేశంలో ఎక్కడా

మిగతా 2 లో...

## యధేచ్చగా అక్రమ ఇసుక రవాణా...

- పట్టించుకొని రెవెన్యూ, మైనింగ్ అధికారులు.
- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధిక ధరలకు విక్రయం!!



**తిరుమలాయపాలెం, నవంబర్ 21, ప్రజాజ్యోతి:** అనుమతి పేరుతో ఇసుక అక్రమ రవాణా యథేచ్చగా సాగుతోంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం, పడమటి తండా, రాకాసి తండా, ప్రాంతాలనుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ఆకేరు, పాలేరు సహా అనుమతి లేని వాగుల నుంచి దర్జాగా ఇసుక తోడేస్తున్నా అడిగేవారు లేకపోవడంతో అడ్డూ అదుపు లేకుండా జోరుగా దందా నడుస్తోంది. నిబంధనలకు పాతరేసి వాగులను లూటీ చేస్తున్నా

మిగతా 2 లో...

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి...)

నందు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుతో చెల్లుబాటు అయ్యే కుల, ఆదాయ ధృవీకరణపత్రాలు జతచేయాలని, గ్రామీణ ప్రాంతానికి చెంది లక్షన్నర ఆదాయం, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనీ తెలిపారు.విటిజి సెట్ – 2025, బిఎల్ వి సెట్ – 2025 పరీక్ష రాసిన వారు మాత్రమే కాకుండా రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, విటిజి సెట్ – 2025, బిఎల్ వి సెట్ – 2025రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పరీక్ష రాయని అనాథలకు మొదట సీట్లు కేటాయించి మిగిలిన వారికి లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అభ్యర్థుల ఎంపిక నవంబర్ 27న ఉదయం 11.00 గంటలకు టేకులపల్లి టీజీ.ఎస్డబ్ల్యూ. ఆర్.ఎస్. జూనియర్ కళాశాల, డైట్ కళాశాల దగ్గర జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000498046నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయం తో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

(మొదటి పేజీ తరువాయి...)

లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు..రైతులకు న్యాయమైన మద్దతు ధర,సమాయానికి కోనుగోలు, పారదర్శక వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన పేర్కొన్నారు..ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తుందని,సన్నాలకు రూ.500బోనస్ ఇస్తుందని చెప్పారు..రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఏవో కనకం సాయి దీక్షిత్,ఏ ఈ ఓ అమృత, సొసైటీ సీఈఓ దామ శ్రీనివాస రావు,ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్,షేక్ షన్ను,వేల్పుల చెంచయ్య, ఆత్మ డైరెక్టర్ గోపాల్ రావు,నాయకులు కర్నాటి రామారావు,పత్తేపురపు సంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా...

(మొదటి పేజీ తరువాయి...)

రెవెన్యూ, మైనింగ్ అధికారులు నామమాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ అవసరాల కోసమంటూ సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుపై కూపన్లు తీసుకొస్తూ, నిర్మాణాలు ఒకచోట జరుగుతుంటే ఇసుక విక్రయాలు మరొక చోట జరుగుతున్నాయి. కాకరవాయి గ్రామంలో గత వారం రోజుల నుండి సుమారు 25 ట్రాక్టర్లతో పట్టపగలే వందల సంఖ్యలో కమర్షియల్ నిర్మాణాలకు ఇసుక తరలిపోతున్నది. అయితే ట్రిప్పు లెక్కన రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ట్రాక్టర్ల యజమానులే బహిరంగంగా చెబుతుండడం దోపిడీ తీరుకు అద్దంపడుతుండగా, అధికారుల వైఖరితో సర్కారు ఆదాయానికి గండి పడుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక దోపిడిని అరికట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# వివి పాలెం లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు.ప్రజలందరూ



చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూసుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇరిగేషన్ ఎస్ఇఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి, నవంబర్ 21, (ప్రజాజ్యోతి)** పట్టణంలోని పలు కుటుంబాలను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం పరామర్శించారు. హనుమాన్ నగర్ 5వ వార్డ్ లో గల చంద్రగిరి కృష్ణమాచారి అనారోగ్యంతో ఉంటే, అదే నగరకు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రావుల రాజబాబు వారి అత్తగారు నరుకుల కస్తూరి అనారోగ్యంతో ఉండగా, కలుపుతారు రోడ్డు లో గల వెలిశాల వెంకటా చారి అనారోగ్యంతో ఉండగా, వెంగళరావు నగర్ కాలనీకి చెందిన భీమిరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యంతో ఉండటంతో, స్నేహ స్కూల్ రోడ్లో గల హెల్త్ అసిస్టెంట్ బార్కొరి నాగరాజు హెల్త్ అసిస్టెంట్ వారి సతీమణి కల్పన అనారోగ్యంతో ఉండటంతో, వారందరిని పరామర్శించారు. వారి మెడికల్ రిపోర్ట్ చూసి పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మందులు సరైన టైంలో వేసుకోవాలని,ఆరోగ్యానికి కాపాడుకోవాలని తెలియజేశారు. పరామర్శించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి , అప్పారావు, గఫార్, భాస్కర్, మానుకోట ప్రసాద్, సన్నీ, వలి, రాంబాబు, జమలయ్య, యూనిస్,మట్టా చెన్నారావు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, దాసరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## బస్టాండ్ లు అభివృద్ధి చేయాలని మంత్రికి ఎమ్మెల్యే రాగమయి వినతి

- ♦ అభివృద్ధిపై పలు మంత్రులను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే



**సత్తుపల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలోని మూడు బస్టాండ్ లో అభివృద్ధి చేయాలని, వాటికి కావాల్సిన మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని, వాటికి అవసరమయ్యే రూ..1కోటి 90 లక్షల రూపాయలు నిధులు అవసరమవుతాయని విన్నవించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలుసుకొని రైతుల సమస్యల పైన పత్తి,ధాన్యం కొనుగోలు సంబంధించిన వివరాలపై మంత్రి తో రైతుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి నియోజకవర్గంలో ఉన్నటు వంటి యుపిఎస్, మండల పరిషత్ పాఠశాలలకు క్రీడలకు కావలసిన సామాగ్రిని సుమారు రూ..1కోటి 20 లక్షల రూపాయలు అవసరమవుతావని, ఎస్టిమేషన్ తయారుచేసి ప్రతిపాదన అందించారు. ఎమ్మెల్యే వివరణకు మంత్రులు సానుకూలంగా స్పందించి,నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల కోసం కచ్చితంగా సహాయ సహకారాలు అందించి నియోజకవర్గాన్ని, అభివృద్ధిలో ముందు ఉంచుతామని హామీ ఇచ్చారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వ్యవస్థాపక దినోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రేపటి పౌరుల్లో క్రమశిక్షణ,సేవా భావం,దేశభక్తి పెంపొందించడంలో (ఎన్సీసీ) నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కృషి ప్రశంసనీయమని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ నిష్టాశర్మ అన్నారు.భారతదేశంలో 77 వ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 32 మంది ఎన్ సీ సీ విద్యార్థులకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్పర్సన్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో క్యాడెట్లలో నిస్వార్థ సేవ,నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఎన్ సీ సీ ముఖ్యం లక్ష్యం మని అన్నారు.




ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు, ఈ యువ బృందాలు ఆపన్న హస్తం అందించాయని, కొవిడ్–19 లాంటి సహాయక చర్యలలో ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విశ్వసనీయతకు నిదర్శనం మని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి,ఆర్ ఐ కామరాజు,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# ఉత్సాహ పూరిత వాతావరణంలో కొనసాగిన చెకుముకి టాలెంట్ టెస్ట్

- విజేతలను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్





**మధిర ప్రజా జ్యోతి :** జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలలో భాగంగా నేడు సిపిఎస్ జిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మధిర నందు జరిగిన పోటీలలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి ప్రతిభ చూపి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహపూరిత వాతావరణంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు పాల్గొన్నారు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాగునూరి విజయకుమార్, అజ్మీర రవి మాట్లాడుతూఆధునిక ప్రపంచం సైన్స్ పునాదులపై కొనసాగుతుందని విద్యార్థుల్లో శాస్త్రీయ భావజాలం పెంపొందించాలని అన్నారు. అందుకోసం చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. మండల స్థాయిలో జరిగిన జెవివి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతల వివరాలను ప్రభుత్వ, రెసిడెన్షియల్, ప్రైవేటు పాఠశాలల విభాగాల్లో ప్రకటించారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు నవంబర్ 28వ తేదీన జిల్లా స్థాయిలో ఖమ్మం లో జరిగే పోటీలకు అర్హత సాధించారని తెలిపారు.విజేతలుప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం: జడ్.పి.హెచ్.ఎస్ మాటూరు జిహెచ్ఎస్ సిపిఎస్ మధిర జడ్పీజీహెచ్ఎస్ మధిర తెలుగు మీడియం .జడ్పీహెచ్ఎస్ మహాదేవపురం జడ్పీహెచ్ఎస్ మాటూరురెసిడెన్షియల్ పాఠశాలలు: మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాలయం మధిరమహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ విద్యాలయం గర్ల్స్, మధిరప్రైవేటు పాఠశాలలు: సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ మధిర భరత్ విద్యాలయం మధిర. నారాయణ బెస్ట్ ఫౌండేషన్ విద్యాలయం మధిరఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో జెవివి పూర్వ మండల అధ్యక్షులు దనీశెట్టి భాస్కరరావు, రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు బి డేవిడ్ రాజు, ఎం శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు షేక్ నాగూర్ వలి, ఏ వినోద రావు,ఈ వీరయ్య, బి చెన్నయ్య, వై సాంబశివ రావు, గుర్రం శ్రీను, పివి రమణమ్మ, ఎం నాగమణి, కే వెంకటేశ్వర్లు, ఈశ్వరి బాయి,ఉపేంద్ర, చాంద్ బేగం మరియు పలువురు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు విజేతలైన విద్యార్థులను అభినందించారు.

# వెంకటరెడ్డి మృతి మట్టా నివాళి



**సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన శీలపు రెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలియజేశారు. సంతాపు వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు

- రామన్నపాలెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నందిగం ప్రభాకర్ రావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన రామన్నపాలెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నందిగం ప్రభాకర్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరామన్నపాలెం గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద సుమారు 35 లక్షలు గ్రామానికి మంజూరు చేశారని డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క కృషితో గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కొరకు ఎస్సీసబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు.గ్రామంలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు విడతల వారీగా నిధులు మంజూరు చేస్తున్న మల్లు బట్టి విక్రమార్క కి గ్రామ ప్రజలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

# వీధి కుక్కలతో ఇబ్బంది పడుతున్న దుద్దెపూడి గ్రామ ప్రజలు



**వేంసూరు :నవంబర్ 21 ప్రజాజ్యోతి** మండలంలో వీధి కుక్కలుతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే తాజాగా మరికొన్ని గ్రామాలు ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు ముఖ్యంగా దుద్దెపూడి గ్రామంలో వీధి కుక్కలు తమ వీరంగం చూపిస్తున్నాయి, చిన్న పిల్లలు ఒంటరిగా బయటకు రావటానికి భయపడుతున్నారు, రాత్రులు ప్రయాణికులు ఈ కుక్కలు వలన ప్రమాదాలు పాలవుతున్నారు ఎవరు లేనపుడు ఇళ్లల్లోకి గుంపులు గుంపులుగా జోరబడుతున్నాయి, వీటి వల్ల గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, రాత్రులు ఒకటే కేకలు అరుపులు వ్యవసాయ పనులు కారణంగా అలసిపోయి నిద్రపోవటానికి కూడా నోచుకోని పరిస్థితి లేదని గ్రామస్తులు వాపోతున్నారు, వీటికి సరియైన మార్గం చూడాలని అధికారులు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధి ప్రదాత మన భట్టి విక్రమార్క

- క్లస్టర్ ఏ ఇంచార్జ్ నందిగం సందీప్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి అని గ్రామాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న భట్టి విక్రమార్క గ్రామాభివృద్ధి ప్రధాతని క్లస్టర్ ఏ ఇంచార్జ్ నందిగం సందీప్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్లస్టర్ ఏ లో ఉన్న అన్ని గ్రామాలకు ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద దాదాపు రెండు కోట్ల 15 లక్షల నిధులను మంజూరు చేశారని రామన్నపాలెం గ్రామానికి 35 లక్షలు ఇనగాలి గ్రామానికి 31 లక్షలు ములుగుమాడు గ్రామానికి 63 లక్షలు సకినవీడు గ్రామానికి 15 లక్షలు తక్కెళ్ళపాడు గ్రామానికి 69 లక్షలు మీనవోలు గ్రామానికి రెండు లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన అన్నారు.

# సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

- డిఎంహెచ్ఓ రామారావు



**తిరుమలాయపాలెం, నవంబర్ 21, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం లోని సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు, రొటీన్ హెల్త్ చెకప్స్, ల్యాబ్ నిర్వహణ, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై వివరణాత్మక సమాచారాన్ని సేకరించారు. అలాగే పిహెచ్సీ ఫార్మసీని ప్రత్యేకంగా పరిశీలించి, ఏ మందులు అందుబాటులో ఉన్నాయో, ఏవి కొరతలో ఉన్నాయో, రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారో స్వయంగా చెక్ చేశారు. మెడికల్ అధికారి డాక్టర్ బోడ వసుంధర నుంచి సేవల అమలు, స్టాక్ వివరాలు, వైద్య సిబ్బంది హాజరు వంటి అంశాలపై నివేదిక తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ పిహెచ్సీ లో డెలివరీలు చేస్తూ, అలాగే ప్రతి ఒక్కహై రిస్క్ కేసును తప్పనిసరిగా తిరుమలాయపాలెం సిహెచ్సికి రిఫర్ చేయాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తిరుమలాయపాలెం సిహెచ్సిలో గైనకాలజిస్ట్‌తో పాటు అన్ని అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయంటూ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి బోడ వసుంధర, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ముదిరాజుల ఆధ్వర్యంలో గ్రామంలోనే ఉన్న చెరువు వద్ద ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ముదిరాజ్ సంగం అధ్యక్షులు మాట్లాడుతూ జెండాను రాష్ట్ర నలుమూలలా ఎగరవేసి జాతి ఐక్యతను చాటుకుందాం. ఈ ప్రత్యేక రోజు ముదిరాజ్ వారసత్వం, సంప్రదాయాలను గౌరవిస్తూ, మత్స్యకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని వారు డిమాండ్ చేసారు.

# ప్రథమ స్థానంలోత్రివేణి@చెకుముకి టాలెంట్ టెస్ట్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయి లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన రిషిత తొమ్మిదవ తరగతికి చెందిన సాయి దీక్షిత్ ఎనిమిదో తరగతికి చెందినవిజయ సహస్ర లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



**తిరుమలాయపాలెం, నవంబర్ 21, ప్రజా జ్యోతి :**ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుంటే భవిష్యత్ లో చాలా బాగుంటుందని జన విజ్ఞాన వేదిక జిల్లా సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ అలవాల నాగేందర్ పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో లోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి సైన్స్ ని ఆచరణాత్మకంగా చేసినప్పుడు మాత్రమే అది సంపూర్ణంగా ప్రజాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. మార్పు రావాలంటే సైన్స్ ఫలాలు ప్రతి పేదవాడికి అందాల్సిన అవసరం ఉందని నాగేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు రంజిత్ కుమార్, హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి విజయకుమారి , ఉపాధ్యాయులు ఏ వి నాగేశ్వరరావు, పి సంతోష, నంద్యా, కే భవాని వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వివిధ పాఠశాల నుంచి విచ్చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలు మొదటి బహుమతి జడ్పి హెచ్ చెస్ జల్లేపల్లి, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ సుబ్లేడ్ , తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ పిండిపోలు, కన్సోలేషన్ ప్రైస్ గా కేజీబీవీ తిరుమలయపాలెం వారికి ఇవ్వడం జరిగింది.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**తిరుమలాయపాలెం, నవంబర్ 21, ప్రజా జ్యోతి :**ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ముదిరాజ్ మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకరవాయి సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ తవడబోయిన కృష్ణ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మత్స్యకారులకు అండగా ఉండడంతో మత్స్యకారులు చేపల పెంపకంలో ముందడుగులో ఉన్నారన్నారు. సంఘం అభివృద్ధి, మత్స్య కారుల సంక్షే మానికి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. సంఘం నాయకులు ఐక్యంగా ఉండి వృత్తిని కొనసాగించుకోవాలన్నారు. ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలిని నియమించాలన్నారు. గ్రామ, జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలన్నారు. తెలంగాణ మత్స్య శాఖకు 3 వేల కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలన్నారు. మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమత్స్యకార సంఘ మాజీ సర్పంచ్ మోర బిక్షం, తవడబోయిన సైదులు, తవడబోయిన కృష్ణ, మోర మల్సూర్,మోర శశి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్య దర్శి తాళ్ల నాగరాజు**
- **అట్టహాసంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 47వ మహాసభలు**
- **జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా రాజు,ప్రవీణ్**




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**ఖమ్మం జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం గ్రామం వద్ద గల జీవీఆర్ ఫంక్షన్ హాల్లో యర్రా శ్రీకాంత్,నర్రా రమేష్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ 47 వ మహాసభలు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు.( ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో నాగరాజు మాట్లాడుతూ.... రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సుమారు పదివేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్ షిప్ లు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.తెలంగాణ ఏర్పడ్డాక విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని,కేసీఆర్ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు అనేక కుట్రలు పన్నాడని విమర్శించారు. పదేళ్ల పాలన పేపర్ లీకేజీలతోనే నడిచిందన్నారు.అనేక హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ తరహాలోనే పాలన కొనసాగిస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని,ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం పట్ల శ్రద్ధ కనబరచాలని హెచ్చరించారు.తెలంగాణలో యూనివర్సిటీ,పీజీ,బీపీడీ కాలేజీలకు అనుబంధంగా గర్ల్స్ హాస్టల్స్ ను నిర్మించాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని,రాష్ట్రంలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని, క్యాంపస్ లల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,ఖమ్మం రూరల్ మండలంలోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని, ఖమ్మం నగర కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్, ఉమెన్స్ జూనియర్ కళాశాలకు అదనపు గదులు నిర్మించాలని,వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని,రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పీఈటీ,పీడీ పోస్టులను స్పెషల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,యూనివర్సిటీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, కేజీబీవీలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పని భారం తగ్గించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతాన్ని అరికట్టి,విద్యార్థినీలపై అత్యాచారాలను నియంత్రించాలని, యూనివర్సిటీలలోని పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు ఇవ్వాలని ఈ మహాసభ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలపై గత 55 ఏళ్లుగా దేశవ్యాప్తంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు. విద్యార్థులు విరివిగా ఎస్ఎఫ్ఐ లో చేరి విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 27 మందితో కూడిన జిల్లా కమిటీని,తొమ్మిది మందితో కూడిన ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా వంకాయల రాజు,తుడుం ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నా యకులు బండి రమేష్,పద్మ,యర్రా శ్రీ నివాసరావు,కొమ్ము శ్రీను,ఉరడీ సు ద ర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీ న్, బొడ్డు మధు,నందిగామ కృష్ణ, పా పిట్ల సత్యనారాయణ,పీ. వెంకట్రావు, ఉప్పలయ్య,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ,భాగం హేమంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు డీ.వెంకటేష్,సంగీత , సాయి, వ రుణ్, ఎం. సాయి, సాత్విక,ఉమేష్,వెంకటేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో సైన్స్ దే కీలక పాత్ర

- **జన విజ్ఞాన వేదిక JVVమండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాగునూరి విజయ్ కుమార్, అజ్మీర రవి**



**మధిర ప్రజా జ్యోతి** సమాజ అభివృద్ధిలో మూఢనమ్మకాల తరిమివేతలో సైన్స్ దే కీలక పాత్ర అని జనవిజ్ఞాన వేదిక మధిర మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం విజయకుమార్ అజ్మీర రవి అన్నారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మధిర నందు జనవిజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రగతి కోసం, స్వావలంబన కోసం సైన్స్ పేరుతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలలో సైన్స్ సంబరాల నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలుగా నిలిచిన విద్యార్థుల తో ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక సిపిఎస్ జిహెచ్ఎస్ మధిర నందు శుక్రవారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ యొక్క ఉపయోగాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో జెవివి మండల పూర్వ అధ్యక్షులు ధనిశెట్టి భాస్కరరావు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు మండల ప్రధాన కార్యదర్శి వీరయ్య మండల కోశాధికారి బి చెన్నయ్య ఎం శ్రీనివాసరావు బి డేవిడ్ రాజు వై సాంబశివరావు ఏ రాంబాబు కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



**మధిర ప్రజా జ్యోతి**మధుర మెయిన్ రోడ్ లోని అపోలో మెడికల్ షాపు నందు శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మరియు మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి హాజరైనారు.అపోలో మెడికల్స్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిబిరంలో మధిరవాసులు అత్యధికంగా పాల్గొని ఉచిత సేవలు వినియోగించుకోవడం జరిగింది. అంతేకాకుండా అపోలో వారి రకరకాల ఉత్పత్తులు డిస్కౌంట్ ధరలకు విక్రయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అపోలో మేనేజర్ రవీంద్ర రెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ మురళి మరియు తెలంగాణ క్యాంప్ ఇంచార్జి అనురాగ్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో మెడికల్ 24/7 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని డిస్కౌంట్ కూడా అందిస్తున్నామని మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

## మధిర మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాదేవపురం

**మధిర ప్రజా జ్యోతి** మధిర మండల స్థాయిలో శుక్రవారం స్థానిక సిపిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మధిర మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహదేవపురం విద్యార్థులు బట్టా కీర్తి, మర్సకట్ల త్రివేణి, తంబల్ల అక్షర ప్రతిభ చూపి తెలుగు మీడియం విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయిలో జరగబోయే చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ సాధు సమాధానం ఉపాధ్యాయులు, పోలె సుధాకర్ యరమల కోటారెడ్డి ఈ. వీరయ్య ఎం శ్రీనివాసరావు భాస్కరరావు రవి చాంద్ బేగం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు,అభినందనలు తెలియజేశారు.

